# Official Spokesperson's response to media queries on opinion of the Working Group on Arbitrary Detention concerning the case of Mr. Christian James Michel

February 26, 2021

# శ్రీ క్రిస్టియస్ జేమ్స్ మైఖేల్ కేసుకు సంబంధించి వర్కింగ్ గ్రూపు వెలిబుచ్చిన ఏకపక్ష నిర్బంధం అభిప్రాయంపై మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి స్పందన

ఫిబ్రవరి 26, 2021

**శ్రీ క్రిస్టియస్ జేమ్స్ మైఖేల్ కేసుకు సంబంధించి వర్కింగ్ గ్రూప్ వెలిబుచ్చిన ఏకపక్ష నిర్బంధ అభిప్రాయంపై మీడియా ప్రశ్నలకు స్పందనగా, అధికార ప్రతినిధి శ్రీ అనురాగ్ శ్రీవాస్తవ ఈ విధంగా పేర్కొన్నారు:**

శ్రీ క్రిస్టియన్ జేమ్స్ మేఖేల్ కేసు విషయంలో అధికారిక ప్రకటన వెలువడటానికి ముందే, ఏకపక్షంగా నిర్బంధించారంటూ వర్కింగ్ గ్రూపు అభిప్రాయపడినట్లు కొన్ని ప్రత్యేక లీకులు మా దృష్టికి వచ్చాయి.

ఈ అభిప్రాయాల నేపథ్యంలో మేము ఒక విషయాన్ని స్పష్టం చేయదలచుకున్నాం, అదేంటంటే వర్కింగ్ గ్రూప్ అనేది న్యాయపరమైన సంస్థ ఏమీ కాదు. అలాగే, అందువల్ల దాని అభిప్రాయాలకు సభ్య దేశాలు న్యాయపరంగా కట్టుబడి ఉండాల్సిన అవసరం లేదు.

ఈ విషయంపై వర్కింగ్ గ్రూప్‌నకు వారి వినతి మేరకు 2020 జూన్‌లో భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించింది.

పరిమిత సమాచారం, గుర్తించబడని మూలాల నుంచి వచ్చే పక్షపాతపూరిత ఆరోపణలు, అలాగే భారత దేశ క్రిమినల్ న్యాయ వ్యవస్థ గురించి తప్పుడు అవగాహన ఆధారంగా వర్కింగ్ గ్రూపు ఈ విధమైన తీర్మానాలు చేయడం పట్ల మేము చింతిస్తున్నాం.

ఇరు సార్వభౌమ దేశాల మధ్య కుదిరిన అప్పగింత ఒప్పందానికి (ఎక్స్‌ట్రాడిషన్ ట్రీటీ) అనుగుణంగానే ఈ అప్పగింత అనేది జరిగింది. న్యాయపరమైన ప్రక్రియ ప్రకారమే ఈ అరెస్ట్ మరియు తదనంతరం కస్టడీలోకి

తీసుకోవడం అనేది చోటుచేసుకున్నాయి, అలాగే దీన్ని ఏవిధంగా కూడా ఏకపక్షమైనదిగా పరిగణించడానికి వీల్లేదు.

ఈ కేసు విషయంలో నిష్పక్షపాతంగా కోర్టులో వాదనలు లేదా నిందితుడికి తన తరఫున లాయర్లను నియమించుకునే హక్కును ఎన్నడూ కాదనలేదు. ఆయన అత్యున్నత న్యాయస్థానం సహా అనేకసార్లు కోర్టులను ఆశ్రయించగలగడం అనేది ఈ వాస్తవానికి నిదర్శనంగా నిలుస్తోంది. అధికార యంత్రాంగం ద్వారా ఆయన లాయర్లను నియమించుకోవడంపై ఎలాంటి అడ్డంకులూ లేవు. ఇతర ఖైదీలతో సమానంగానే ఆయనను కూడా పరిగణించడం జరుగుతోంది అలాగే నిబంధనల ప్రకారం జైలు అధికారులు అన్ని సదుపాయాలనూ కల్పిస్తున్నారు.

మానవ హక్కుల ఉల్లంఘన ఆరోపణలపై భారత్‌లో చురుకైన మరియు స్వతంత్ర న్యాయ వ్యవస్థ ద్వారా పటిష్టమైన ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగం అమల్లో ఉన్న విషయాన్ని వర్కింగ్ గ్రూపు కచ్చితంగా తెలుసుకోవాల్సి ఉంది. అంతేకాకుండా పారిస్ మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా 'కేటగిరీ-ఏ' జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా ఇక్కడ ఉందన్నది గుర్తుంచుకోవాలి.

వర్కింగ్ గ్రూప్ అభిప్రాయాల ఆధారంగా పుట్టుకొచ్చిన ఈ ఆరోపణలన్నీ వాస్తవ విరుద్ధమైనవి. అందువల్ల వర్కింగ్ గ్రూపు వెలిబుచ్చిన ఈ అభిప్రాయాలను భారత ప్రభుత్వం తోసిపుచ్చుతోంది.

మానవ హక్కుల మండలిలో బాధ్యతాయుతమైన సభ్య దేశంగా ఉన్న భారత్, వర్కింగ్ గ్రూప్‌నకు తన సహకారాన్ని కొనసాగిస్తుంది. అలాగే అందరి మానవ హక్కులనూ పరిరక్షించడం మరియు ప్రోత్సహించేందుకు, భారతీయ చట్టాలకు లోబడి సాధ్యమైనంత మేరకు అవసరమైన సమాచారాన్ని అందిస్తుంది.

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 26, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.